ఆణిముత్యాల తెలుగు పద్యాల సంకలనం

# వర్ణన రత్నాకరము

పాఠకమిత్ర వ్యాఖ్య – పదిహేడవ సంపుటం

సంకలనకర్త

**దాసరి లక్ష్మణస్వామి**

వ్యాఖ్యాతలు

**బేతవోలు రామబ్రహ్మం** **అద్దంకి శ్రీనివాస్**

ప్రచురణ

ప్రాచీన తెలుగు - అధ్యయనకేంద్రం

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

&

**ఎమెస్కో** హైదరాబాద్

# వర్ణన రత్నాకరము

## పాఠకమిత్ర వ్యాఖ్య – పదిహేడవ సంపుటం

## విషయసూచిక


| | అంశం | పద్యసంఖ్య | పుట | వ్యాఖ్యాత |
|---|---|---|---|---|
| | సంపాదకీయం | | 7–8 | |
| 1. | శ్రీకారము, కావ్యాభిలాష, బ్రహ్మ విష్ణు మహేశ్వర స్తుతి వాణీ లక్ష్మీ పార్వతీ స్తుతి, వేంకటేశ్వర స్తుతి, కాశీ విశ్వేశ్వర స్తుతి | 1–13 | 9–28 | బేతవోలు రామబ్రహ్మం |
| 2. | కుక్కుటేశ్వర స్తుతి, భీమేశ్వర స్తుతి, కోటి లింగేశ్వర స్తుతి, సూర్య స్తుతి, అగ్నిస్తుతి, మహేంద్ర స్తుతి, దత్తాత్రేయ స్తుతి | 14–58 | 29–69 | ॥ |
| 3. | రామేశ్వర స్తుతి, అగస్త్య స్తుతి, యాజ్ఞ వల్క్య స్తుతి, సూత స్తుతి, వాసుకి స్తుతి, తక్షక స్తుతి, నదీ స్తుతి, కవి స్తుతి, విశ్వకర్మ స్తుతి | 59–97 | 70–109 | ॥ |
| 4. | బ్రహ్మ వర్ణనము, విష్ణు వర్ణనము, కాలము, కాలప్రమాణము | 98–156 | 110–178 | ॥ |
| 5. | అక్షౌహిణీ సంఖ్య, సంఖ్యానీకము, నక్షత్ర రాశులు, కలియుగము | 157–208 | 179–215 | ॥ |
| 6. | కృత త్రేతాద్వాపర యుగములు, సువర్ణదానాదులు, పాత్రాపాత్రనిర్ణయము, దేవాలయాది ప్రతిష్ఠలు | 209–284 | 216–266 | ॥ |
| 7. | మహోత్పాతములు, దంతధావన పద్ధతి, భూషణ ధారణ పద్ధతి, వస్త్రధారణ పద్ధతి, పుష్పధారణ పద్ధతి, చందన చర్చా పద్ధతి | 285–332 | 267–302 | అద్దంకి శ్రీనివాస్ |
| 8. | ప్రాతః స్నానాదులు, భోజన నియమములు | 333–373 | 303–327 | ॥ |
| | కావ్యసూచిక | | 328–338 | |
| | పద్య సంఖ్యానుక్రమణిక | | 339–344 | |
| | దాసరి లక్ష్మణస్వామి పరిచయం | | 345–352 | |

# శ్రీకారము

**01.** కం. **శ్రీకారము శుభకర మగు**
**శ్రీకారము సకలకార్యసిద్ధి నొసంగున్**
**శ్రీకారము కీర్తిద మగు**
**శ్రీకారముఁ గృతుల నాదిఁ జేకూర్పఁ దగున్**

*చాటుధార*

**అన్వయం** : శ్రీకారము – శుభకరము – అగున్. శ్రీకారము – సకల – కార్య – సిద్ధిన్ – ఒసంగున్. శ్రీకారము – కీర్తిదము – అగున్. శ్రీకారమున్ – కృతులన్ – ఆదిన్ – చేకూర్పన్ – తగున్.

**వ్యాఖ్య** : శ్రీ అనే అక్షరం (శ్రీకారము) సమస్త శుభాలూ కల్గిస్తుంది (శుభకరమగున్). అది అన్ని కార్యాలనూ సిద్ధింపజేస్తుంది – ఫలవంతాలను చేస్తుంది. అలాగే మంచి యశస్సును అందిస్తుంది (కీర్తిదము + అగున్). అందుకని కావ్యాలలో (కృతులన్) ఈ శ్రీకారాన్ని ప్రారంభ పద్యంలో తొలి అక్షరంగా ఉండేట్టు కూర్చడం (ఆదిన్ చేకూర్పన్) చాలా మంచిది, తగిన పని (తగున్).

**విశేషాలు** : ప్రారంభ పద్యంలో తొలి అక్షరంగా శ్రీకారాన్ని కూర్చడం తెలుగు కవుల ఆచారం, సంప్రదాయం. తెలుగు లాక్షణికులూ సకలదోషనివారిణిగా ఈ నియమం చెప్పారు. వ్యాసకాళిదాసాది సంస్కృతకవుల కావ్యాలలో ఇది కనిపించదు. నిన్న మొన్నటిదాకా తెలుగువాళ్లు ఉత్తరంముక్క రాయాలన్నా శ్రీకారంతోనే ప్రారంభించేవాళ్లు. అందుకే శ్రీకారం చుట్టడం అనే మాట – ప్రారంభించడం అనే అర్థంలో స్థిరపడింది.

★★★

**02.** కం. **శుభదేవతా త్రయంబును**
**శుభఖచరత్రయముఁగలిగి శుభవాచకమై**
**యభినుతిఁ గాంచిన కతమున**
**శుభములు శ్రీకారమునకుఁ జొప్పడు టరుదే!**

*సుమనోమనోభిరంజనము, 1 – 1*